నమస్తే తెలంగాణ

31 july 2014

www.namasthetelangaana.com

మన పత్రిక మన ఆత్మగౌరవం

Published Simultaneously from Hyderabad | Karimnagar | Warangal | Khammam | Nalgonda | Mahaboobnagar | Nizamabad |

# 'బెలారూస్‌లో వైద్య విద్యకు అత్యుత్తమ అవకాశాలు'

బంజారాహిల్స్,జూలై30(టీమీడియా) : విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించే వారి కోసం యూరప్‌లోని బెలారూస్ దేశంలో అత్యుత్తమ అవకాశాలు ఉన్నాయని భారత్‌లో బెలారూస్ దౌత్యవేత్త షెర్గెయ్ ట్రూట్స్యాక్ అన్నారు. బుధవారం బంజారాహిల్స్‌లోని తాజ్‌దక్కన్ హోటల్‌లో బెలారూస్ దేశంలో వైద్య విద్య అవకాశాలపై మెడిక్ అబ్రాడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వైద్య విద్యలో ఎంతో నాణ్యమైన బోధనతో ఎంబీబీఎస్ కోర్సులను అందజేస్తున్న బెలారూస్ ప్రభుత్వ యూనివర్సిటీల్లో అడ్మిషన్లను ప్రారంభించినట్లు తెలిపారు. యూరప్ మధ్యభాగంలో ఉన్న తమ దేశంలో ఏటా 70 దేశాల నుంచి 12వేల మందికి పైగా విద్యార్థులు వైద్య విద్యను అభ్యసిస్తున్నారని, భారత్‌నుంచి కూడా ఎక్కువ మంది విద్యార్థులు తమ దేశంలో విద్యనభ్యసించేందుకు అవకాశాలున్నాయన్నారు. కార్యక్రమంలో బెలారూస్‌కు చెందిన విటెస్ యూనివర్సిటీ వైస్ డీన్ ఎలీనా బెలికోవా, ఆ సంస్థ మెడికో అబ్రాడ్ మేనేజింగ్ పార్ట్‌నర్ వి. రాజారాం పాల్గొన్నారు.